**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12.01.2018.**

# సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించే కార్యక్రమాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, సంక్రాంతి సంబరాల పేరుతో కొంత మంది కోడి పందేలను నిర్వహించ డానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారము వచ్చినది. అందువలన సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించే కార్యక్రమాలకు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందాలని తెలియజేస్తున్నాము. కార్యక్రమం పేరు, నిర్వహించే ప్రదేశం, సంబంధిత స్థల యజమాని పేరు మరియు అంగీకార పత్రం తదితర పూర్తి వివరాలను పొందుపరుస్తూ దరఖాస్తులను సమర్పించాలి. సమర్పించిన దరకాస్తులను పూర్తిగా పరిశీలించిన అనంతరం మాత్రమే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

సంక్రాంతి సంబరాల పేరుతో ఎవరైనా పోలీసు అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తున్నాము. పండుగ వేడుకలను సంతోషంగా జరుపుకునేందుకు గాను నగర పోలీసులు సహకరిస్తారని తెలియజేస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించి పోలీసులు కఠిన చర్యలు చేపట్టే పరిస్థితి తీసుకురావద్దని హెచ్చరిస్తున్నాము.

సంక్రాంతి సంబరాలు నిర్వహించే ప్రదేశంలో కార్యక్రమాలను అన్ని దిశల్లో పర్యవేక్షించే విధంగా సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి. అలాగే సాయంత్రం 6 గంటలలోపుగా ఆయా కార్యక్రమాలు ముగిసే విధంగా రూపొందించుకోవాలని తెలియజేస్తున్నాము.

హైకోర్టు ఆదేశముల ప్రకారము కోడి పందెములను నిషేదింపబడినది. ఎవరైన సంక్రాంతి సంబరాల పేరుతో కోడి పందెములు నిర్వహిస్తే అట్టి వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకోబడును.

కావున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్‌కు భంగం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని తెలియజేస్తూ, శాంతి భద్రతలు కాపాడంలో నగర ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరుతున్నాము.

**జాయింట్ పోలీస్ కమీషనర్**
**విజయవాడ నగరం.**